# యిర్మీయా 4వ అధ్యాయము

**1** ఇదే యెహోవా వాక్కు - ఇశ్రాయేలూ, నీవు తిరిగి రానుద్దేశించినయెడల నా యొద్దకేరావలెను, నీవు ఇటు
అటు తిరుగుటమాని నీ హేయక్రియలను నా సన్నిధి నుండి తొలగించి 2 సత్యమునుబట్టియు న్యాయమును
బట్టియు నీతినిబట్టియు యెహోవా జీవముతోడని తమకు ఆశీర్వాదము కలుగుననుకొందురు, ఆయనయందే
అతిశయపడుదురు. 3 యూదావారికిని యెరూషలేము నివాసులకును యెహోవా ఈలాగు
సెలవిచ్చుచున్నాడు-ముళ్లపొదలలో విత్తనములు చల్లక మీ బీటిపొలమును దున్నుడి.4 అవిధేయులై యుండుట
మానుకొని మీ దుష్టక్రియలను బట్టి యెవడును అర్పివేయలేనంతగా నా ఉగ్రతఅగ్నివలె కాల్చకుండునట్లు
యూదావారలారా, యెరూషలేము నివాసులారా, యెహోవాకు లోబడియుండుడి.5 యూదాలో సమాచారము
ప్రకటించుడి, యెరూషలే ములో చాటించుడి,దేశములో బూర ఊదుడి, గట్టిగా హెచ్చరిక చెయుడి,
ఎట్లనగా-ప్రాకారముగల పట్టణ ములలోనికి పోవునట్లుగా పోగై రండి.6 సీయోను చూచునట్లు ధ్వజము
ఎత్తుడి;పారిపోయి తప్పించుకొనుటకుఆలస్యము చేయకుడని చెప్పుడియెహోవానగు నేను ఉత్తరదిక్కునుండి కీడును
రప్పించు చున్నాను, గొప్ప నాశనమును రప్పించుచున్నాను.7 పొదలలో నుండి సింహము
బయలుదేరియున్నది;జనముల వినాశకుడు బయలుదేరియున్నాడు, నీ దేశమును నాశనము చేయుటకు అతడు
ప్రయానమై తన నివాసమును విడిచియున్నాడు, నీ పట్టణములు పాడై నిర్జనముగానుండును.8 ఇందుకై గోనెపట్ట
కట్టుకొనుడి; రోదనము చేయుడి, కేకలు వేయుడి, యెహోవా కోపాగ్ని మనమీదికి రాకుండ మానిపోలేదు;9
ఇదేయెహోవా వాక్కు ఆ దినమున రాజును అధిపతులును ఉస్మత్తులగుదురు, యాజకులు విభ్రాంతి
నొందుదురు,ప్రవక్తలు విస్మయ మొందుదురు.10 అప్పుడు నేనిట్లంటిని-కటకటా, యెహోవా ప్రభువా, ఖడ్గము
హత్యచేయుచుండగా నీవు-మీకు క్షేమముకలుగునని చెప్పి నిశ్చయముగా ఈ ప్రజలను యెరూషలేమును
బహుగామోసపుచ్చితివి.11 ఆ కాలమున ఈ జనులకును యెరూషలేమునకును ఈలాగు చెప్పబడును-అరణ్యమందు
చెట్లులేని మెట్టలమీదనుండి వడగాలి నా జనులకుమార్తెతట్టు కైననను శద్ధిచేయుటకైనను తగినది కాదు.న12
అంతకంటె మిక్కుటమైన గాలి నామీద కొట్టుచున్నది.ఇప్పుడు వారిమీదికి రావలసిన తీర్పులు సెలవిత్తును అని
యెహోవా చెప్పుచున్నాడు.13 మేఘములు కమ్మునట్లు ఆయన వచ్చుచున్నాడు, ఆయన రథములు సుడిగిలివలె
నున్నవి, ఆయన గుఱ్ఱములు గద్దలకంటె వేగముగలవి. అయ్యో, మనము దోపుడు సొమ్మయితిమి.14 యెరూషలేమా,
నీవు రక్షంపబడునట్లుప నీ హృదయములోనుండి చెడుతనము కడిగివేసికొనుము, ఎన్నాళ్లవరకు నీ దుష్టాభి
ప్రాయములు నీకుకలిగియుండును;15 దాను ప్రదేశమున నొకడు ప్రకటన చేయుచున్నాడు కీడు వచ్చుచున్నదని
ఎఫ్రాయిము కొండలయందొకడు చాటించుచున్నాడు,16 ముట్టడివేయువారు దూరదేశమునుండి వచ్చి
యూదాపట్టణములను పట్టుకొందుమని బిగ్గరగా అరచుచున్నారని యెరూషలేమును గూర్చి ప్రకటనచేయుడి,
జనములకు తెలియజేయుడి. 17 ఆమె నామీద తిరుగుబాటు చేసెను గనుక వారు చేనికాపరులవలె దానిచుట్టు
ముట్టడివేతురు; ఇదే యెహోవా వాక్కు .18 నీ ప్రవర్తనయు నీ క్రియ లును వీటిని నీమీదికి రప్పించెను. నీ
చెడుతనమే దీనికి కారణము, ఇది చేదుగానున్నది గదా, నీ హృదయము నంటుచున్నది గదా? 19 నా కడుపు,

నా కడుపు, నా అంతరంగములో నా కెంతో వేదనగానున్నది;తాళలేను; నా ప్రాణమా, బాకానాదము వానబడుచున్నది
గదా, యుద్ధఘోష నీకు  వినబడుచున్నది గదా? 20 కీడు వెంట కీడు వచ్చుచున్నది, దేశమంతయు దోచుబడుచున్నది,
నా గుడారములును హఠాత్తుగాను నిమిషములో నా డేరా తెరలును దోచుకొనబడియున్నవి. 21 నేను ఎన్నాళ్లు
ధ్వజమును చూచుచుండవలెను? బూరధ్వని నే నెన్నాళ్లు వినుచండవలెను?22 నా జనులు  అవివేకులు వారు
నన్నెరుగరు, వారు మూఢులైన పిల్లలు వారికి తెలివిలేదు, కీడుచేయుటకు వారికి తెలియును గాని మేలు చేయుటకు
వారికి బుద్ధి చాలదు. 23 నేను భూమిని చూడగా అది నిరాకారముగాను శూన్యముగాను ఉండెను;ఆవాశముతట్టు
చూడగా అచ్చట వెలుగులేకపోయెను. 24 పర్వతములను చూడగా  అవి కంపించుచున్నవా కొండలన్నియు
కదులుచున్నవి. 25 నేను చూడగా నరుడొకడును లేకపోయెను,  ఆకాశపక్షులన్నియు ఎగిరిపోయి యుండెను26
నేను చూచుచుండగాఫలవంతమైన భూమి యెడారి ఆయెను, అందులోని పట్టణములన్నియు యెహోవా కోపాగ్నికి
నిలువలేక ఆయన యెదుట నుండకుండ పడగొట్టబడియుండెను. 27 యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు–ఈ
దేశమంతయు పాడగును గాని నిశ్శేషముగా దాని నాశనము  చేయును. 28 దానినిబట్టి భూమి దుఃఖించుచున్నది,
పైన ఆకాశము కారు కమ్మి యున్నది, అయితే నేను దానిని నిర్ణయించినప్పుడు మాట ఇచ్చితిని, నేను పశ్చాత్తాప
పడుటలేదు రద్దుచేయుటలేదు. 29 రౌతులును విలుకాండ్రును చేయు ధ్వని విని పట్టణస్థులందరు పారిపోవుచున్నారు.
తుప్పలలో చూరుచున్నారు, మెట్టలకు ఎక్కుచున్నారు, ప్రతి పట్టణము నిర్జనమాయెను వాటిలో  నివాసులెవరును
లేరు. 30  దోచుకొన బడినదానా, నీవేమి చేయుదువు?రక్తవర్ణవస్త్రములు కట్టుకొని సువర్ణభూషణములు ధరించి
కాటుకచేత నీ కన్నులు పెద్దవిగా చేసి కొనుచున్నావే;నిన్ను నీవు అలంకరించుకొనుట వ్యర్థమే;నీ విటకాండ్రు నిన్ను
తృణీకరించుదురు, వారే నీ  ప్రాణము నీయజూచుచున్నారు. 31 ప్రసవవేదన పడు స్త్రీ కేకలు వేయునట్లు, తొలికానుపు
కనుచు వేరనపడు స్త్రీకేకలు వేయునట్లు తొలికానుపు కనుచు వేరనపడు స్త్రీ కేకలు వేయునట్లు సీయోనుకుమార్తె –
అయ్యో నాకు శ్రమ, నరహంతకులపాలై నేను మూర్ఛిల్లుచున్నాను అని యెగరోజుచు చేతులార్చుచు కేకలు వేయుట
నాకు వినబడుచున్నది.

# Jeremiah 4

1 If thou wilt return, O Israel, saith the LORD, return unto me: and if thou wilt put away thine abominations out of my sight, then shalt thou not remove.

2 And thou shalt swear, The LORD liveth, in truth, in judgment, and in righteousness; and the nations shall bless themselves in him, and in him shall they glory.

3 For thus saith the LORD to the men of Judah and Jerusalem, Break up your fallow ground, and sow not among thorns.

4 Circumcise yourselves to the LORD, and take away the foreskins of your heart, ye men of Judah and inhabitants of Jerusalem: lest my fury come forth like fire, and burn that none can quench it, because of the evil of your doings.

5Declare ye in Judah, and publish in Jerusalem; and say, Blow ye the trumpet in the land: cry, gather together, and say, Assemble yourselves, and let us go into the defenced cities.

6Set up the standard toward Zion: retire, stay not: for I will bring evil from the north, and a great destruction.

7The lion is come up from his thicket, and the destroyer of the Gentiles is on his way; he is gone forth from his place to make thy land desolate; and thy cities shall be laid waste, without an inhabitant.

8For this gird you with sackcloth, lament and howl: for the fierce anger of the LORD is not turned back from us.

9And it shall come to pass at that day, saith the LORD, that the heart of the king shall perish, and the heart of the princes; and the priests shall be astonished, and the prophets shall wonder.

10Then said I, Ah, Lord GOD! surely thou hast greatly deceived this people and Jerusalem, saying, Ye shall have peace; whereas the sword reacheth unto the soul.

11At that time shall it be said to this people and to Jerusalem, A dry wind of the high places in the wilderness toward the daughter of my people, not to fan, nor to cleanse,

12Even a full wind from those places shall come unto me: now also will I give sentence against them.

13Behold, he shall come up as clouds, and his chariots shall be as a whirlwind: his horses are swifter than eagles. Woe unto us! for we are spoiled.

14O Jerusalem, wash thine heart from wickedness, that thou mayest be saved. How long shall thy vain thoughts lodge within thee?

15For a voice declareth from Dan, and publisheth affliction from mount Ephraim.

16Make ye mention to the nations; behold, publish against Jerusalem, that watchers come from a far country, and give out their voice against the cities of Judah.

17As keepers of a field, are they against her round about; because she hath been rebellious against me, saith the LORD.

18Thy way and thy doings have procured these things unto thee; this is thy wickedness, because it is bitter, because it reacheth unto thine heart.

19My bowels, my bowels! I am pained at my very heart; my heart maketh a noise in me; I cannot hold my peace, because thou hast heard, O my soul, the sound of the trumpet, the alarm of war.

20Destruction upon destruction is cried; for the whole land is spoiled: suddenly are my tents spoiled, and my curtains in a moment.

21How long shall I see the standard, and hear the sound of the trumpet?

[22]For my people is foolish, they have not known me; they are sottish children, and they have none
understanding: they are wise to do evil, but to do good they have no knowledge.

[23]I beheld the earth, and, lo, it was without form, and void; and the heavens, and they had no light.

[24]I beheld the mountains, and, lo, they trembled, and all the hills moved lightly.

[25]I beheld, and, lo, there was no man, and all the birds of the heavens were fled.

[26]I beheld, and, lo, the fruitful place was a wilderness, and all the cities thereof were broken down at
the presence of the LORD, and by his fierce anger.

[27]For thus hath the LORD said, The whole land shall be desolate; yet will I not make a full end.

[28]For this shall the earth mourn, and the heavens above be black; because I have spoken it, I have
purposed it, and will not repent, neither will I turn back from it.

[29]The whole city shall flee for the noise of the horsemen and bowmen; they shall go into thickets, and
climb up upon the rocks: every city shall be forsaken, and not a man dwell therein.

[30]And when thou art spoiled, what wilt thou do? Though thou clothest thyself with crimson, though
thou deckest thee with ornaments of gold, though thou rentest thy face with painting, in vain shalt
thou make thyself fair; thy lovers will despise thee, they will seek thy life.

[31]For I have heard a voice as of a woman in travail, and the anguish as of her that bringeth forth her
first child, the voice of the daughter of Zion, that bewaileth herself, that spreadeth her hands, saying,
Woe is me now! for my soul is wearied because of murderers.